## క్లుప్తంగా

### కన్నెపల్లి తహసీల్దార్‌గా దత్తు ప్రసాద్‌రావు



భీమిని: కన్నెపల్లి తహసీల్దార్‌గా దత్తు ప్రసాద్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాంచందర్ బదిలీపై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లగా, ఆయన స్థానంలో పెద్దపల్లి జిల్లా నుంచి దత్తు ప్రసాద్‌రావు ఇక్కడకు వచ్చారు.

### ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

కాసిపేట: ఉపాధ్యాయులు ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో యాదయ్య కోరారు. మండలంలోని లంబాడితండా(ఎస్) జెడ్పీ పాఠశాలలో జరుగుతున్న ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ తరగతులను గురువారం పరిశీలించారు. తెలుగు సబ్జెక్టులో బోధనపై మెలకువలపై రెండు రోజుల శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 8వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి లచ్చయ్య, శిక్షకులుగా విషయ నిపుణులు కిరణ్‌కుమార్, నవీన తదితరులు ఉన్నారు.

### రోడ్లు ఊడ్చి నిరసన



ఊడుస్తున్న స్వీపర్లు

పాతమంచిర్యాల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు జెడ్పీ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రోడ్లపై ఊడుస్తూ గురువారం నిరసన తెలిపారు. స్వీపర్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగన్న, వెంకటేశ్, లింగన్న, బయ్యన్న, సత్తయ్య, రామన్న, శంకర్ పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో తీజ్



పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

నెన్నెల: మండలంలోని నార్వాయిపేటలో బంజారాల సంప్రదాయ తీజ్ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యువతులు నూతనవస్త్రాలు ధరించి 9 రోజుల పాటు నీళ్లు పోస్తూ పెంచిన గోధుమ నారుబుట్టలతో ఆటాపాటలతో సరదాగా ఆడిపాడారు. సంప్రదాయ నృత్యాలు చేస్తూ సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని పూజలు చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేతరి స్వామి తీజ్ వేడుకలకు రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, సర్పంచ్ నీలమ్మ పాల్గొన్నారు.

### బీసీ జాగృతి నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రభాకర్



మంచిర్యాలరూరల్ (హాజీపూర్): తెలంగాణ బీసీ జాగృతి నియోజకవర్గ అధ్యక్షుడిగా బేర ప్రభాకర్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ గురువారం ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్‌కు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రమదానం

రామకృష్ణాపూర్: పట్టణంలోని గురుకుల పాఠశాల ఆవరణలో బీజేపీ నాయకులు గురువారం శ్రమదానం చేపట్టారు. పిచ్చిమొక్కలతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించారు. పాఠశాల ఆవరణలో పాముల బెడద ఎక్కువగా ఉండటంతో శ్రమదానం చేపట్టినట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు మహంకాళి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పత్తి శ్రీనివాస్, ఆరుముళ్ల పోషం, సత్యనారాయణ, శ్యాం, వేముల అశోక్ పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

దండేపల్లి: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో దండేపల్లిలో సీఎం కేసీఆర్‌కు గురువారం ఉత్తరాలు రాశారు. జర్నలిస్టులు గోపతి శ్రీనివాస్, వెంకటేశ్, ఎనగందుల సత్యం, బచ్చల సుభాష్, వెంకటపతి, కుమారస్వామి, గోపాల్ పాల్గొన్నారు.

# ట్రాన్స్‘ఫార్మర్’ల కష్టాలు



స్తంభం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ తొలగించిన దృశ్యం



దండేపల్లి సబ్‌స్టేషన్ వద్ద రైతుల నిరసన

- 26 రోజులుగా పూర్తికాని మరమ్మతు
- సాగు పనులు సాగక రైతుల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు

దండేపల్లి: వ్యవసాయానికి ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందిస్తున్నప్పటికీ సమస్య తలెత్తినప్పుడు అధికారులు పట్టించుకోకపోతే, అది ఇచ్చి కూడా ప్రయోజనం లేకుండా అవుతుంది. అలాంటి సమస్య దండేపల్లి మండలం గుడిరేవు రైతులకు ఎదురైంది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి 26 రోజులు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతుకు నోచుకోలేదు. ఈ విషయంపై అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో ఏఈ రాయనర్సును కలిసేందుకు గురువారం దండేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వచ్చారు. ఆ సమయంలో ఏఈ అక్కడ లేకపోవడంతో నిరసన తెలిపారు.

**ఇదీ సమస్య..**

మండలంలోని గుడిరేవులో వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏర్పాటు చేసిన ఎస్ఎస్–6, ఎస్ఎస్–23 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. వాటిని లక్సెట్టిపేటలోని ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు (ఎస్పీఎమ్) కేంద్రానికి తీసుకెళ్లారు. మరమ్మతు కోసం మండల విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి, టీఆర్ నోట్, పీఆర్‌లు తీసుకున్నారు. ఎస్పీఎమ్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువగా ఉండటంతో, సమయం పడుతుందని చెప్పడంతో రైతులు వెనక్కివచ్చారు. మళ్లీ కొన్నిరోజుల అక్కడికి వెళ్లగా, ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చేందుకు టీఆర్, పీఆర్ నోట్ పేపర్లు అడిగారు. రైతులు మరమ్మతుకు వెళ్లేటప్పుడు తీసుకున్నవి ఇవ్వగా, అవి చెల్లవన్నారు. ఆన్‌లైన్‌లో తీసుకున్న వారం వరకే అవి పనిచేస్తాయని తెలిపారు. ఈ విషయం తెలియక రైతులు కంగుతిన్నారు. సమస్యను సంబంధిత ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. మళ్లీ కొత్తగా టీఆర్, పీఆర్ నోట్ పేపర్లు కావాలని అడిగితే రేపు మాపు అంటూ కాలాయాపన చేస్తున్నారు. పేపర్లు లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు కేంద్రంలో ఉండిపోవడంతో తమ విద్యుత్ సమస్య తీరడం లేదని, సాగు పనులు ముందుకు సాగడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు తెప్పించి బిగించి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

**సమస్య పరిష్కరిస్తాం**

రైతులు కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను లక్సెట్టిపేటలోని మరమ్మతు కేంద్రంలో అప్పగించారు. ఆ సమయంలో టీఆర్, పీఆర్ నోట్ పేపర్లు అక్కడ అందించలేదు. వారి వద్దనే పెట్టుకున్నారు. గడువు దాటిన తర్వాత వెళ్లడంతో అవి చెల్లుబాటు కాలేదు. మళ్లీ కొత్తగా, టీఆర్, పీఆర్ పేపర్లు అందించి ట్రాన్స్‌ఫార్మర్లు తెప్పించి బిగించి విద్యుత్ సమస్యను తీరుస్తాం.
– రాయనర్సు, విద్యుత్ ఏఈ, దండేపల్లి

## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



చెన్నూర్‌లో పౌష్టికాహారం అందజేస్తున్న సీడీపీవో రమాదేవి



దండేపల్లి: తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ

మంచిర్యాలటౌన్/దండేపల్లి/చెన్నూర్‌రూరల్/చెన్నూర్/జన్నారం: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గురువారం ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని అన్నారు. జన్నారం మండలం కలమడుగు 1వ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పదార్థాలతో తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపే చిత్రాన్ని వేసి ఆకట్టుకున్నారు.

### భగీరథ పైపులైన్ లీకేజీ



మంచిర్యాలరూరల్(హాజీపూర్): గుడిపేట శివారులో జాతీయ రహదారి పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ గురువారం ఒక్కసారిగా లీకేజీకి గురైంది. పెద్ద ఎత్తున నీరు ఎగిసిపడుతోంది. చెట్ల పొదల్లో కనబడకుండా ఉన్న పైప్‌లైన్ లీకేజీతో ఆ ప్రాంతమంతా నీటితో నిండిపోయింది. అధికారులకు ‘సాక్షి’ సమాచారం అందించడంతో లీకేజీ మరమ్మతు పనులు హుటాహుటిన చేపట్టారు.

### కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

మంచిర్యాలటౌన్: జిల్లాకేంద్రంలోని 9వ వార్డులోని రంగంపేట్, ఆండాళమ్మ కాలనీకి వెళ్లే మార్గమధ్యలో కల్వర్టు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య గురువారం భూమిపూజ చేశారు. వార్డు కౌన్సిలర్ సునీత, మాజీ కౌన్సిలర్లు కిషన్, రాజన్న, కమల, రమేశ్, తిరుపతి, రవీందర్, మల్లేశ్, భీమయ్య, బక్కయ్య, సంపత్, శేఖర్ పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్ టింబర్ యార్డులోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య పేర్కొన్నారు. ఏరియా స్టోర్స్‌లో నాయకులు పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులకు నాలుగవ కేటగిరి యాక్టింగ్‌ను నమోదు చేయలన్నారు. క్రాంతి, దుర్గం లక్ష్మణ్, నామాల శ్రీను, మహేశ్ ఉన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



కోటపల్లి: విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ సురేఖ



ఏసీసీ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

మంచిర్యాలటౌన్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఏసీసీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఏఎన్ఎం దివ్య, అంగన్‌వాడీ టీచర్ ఎస్. పద్మ మాత్రలు వేశారు. శ్రీశ్రీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మాత్రలు వేసినట్లు టీచర్ శ్రీలక్ష్మి తెలిపారు.

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధి షంషీర్‌నగర్‌లో మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ప్రారంభించారు. 19 ఏళ్లలోపు విద్యార్థులకు మాత్రలు అందించాలని సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు అలేఖ్య, సూపర్ వైజర్ మెర్సీ ఉన్నారు.

జైపూర్: మండల వ్యాప్తంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ సునీత, ప్రభుత్వ వైద్యాధికారి అనీల్‌రావు, సీహెచ్‌వో రామ్మూర్తి, శ్రీనివాస్, నాందేవ్ ఉన్నారు.

చెన్నూర్‌రూరల్: అంగ్రాజ్‌పల్లి, దుగ్నెపల్లిలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. సర్పంచ్ రత్న మంజుల, వైద్యుడు కృష్ణతేజ, హెచ్‌ఈవో జగదీశ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): దొనబండలోని జెడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు సర్పంచ్ జాడి సత్యం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

దండేపల్లి: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. మండల వైద్యాధికారి సతీశ్, సర్పంచ్ చంద్రకళ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కోటపల్లి: స్థానిక గిరిజన బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ సురేఖ పంపిణీ చేశారు. డాక్టర్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారం: కలమడుగు వివేకానంద పాఠశాల విద్యార్థులకు వైద్యురాలు గంగాదేవి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. హెల్త్ అసిస్టెంట్లు పోచయ్య, విశ్వాస, ప్రిన్సిపాల్ సతీశ్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని వెంకట్రావుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ అన్నం మంగ అందించారు. వైద్యాధికారి సతీశ్, సీహెచ్‌వో దీక్షిత, హెచ్‌ఈవో లక్ష్మణ్‌స్వామి, సూపర్‌వైజర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైద్యుడు కృష్ణ, ఎంపీపీ రాజేశ్వరి ఉన్నారు.

మందమర్రిరూరల్: కేజీబీవీ విద్యార్థినులకు జెడ్పీటీసీ రవి, వైద్యాధికారి రమేశ్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీడీవో శశికళ, సీడీపీవో విజయలక్ష్మి వైద్యసిబ్బంది ఉన్నారు.

## రుణమాఫీ సంబురం



నెన్నెలలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



హాజీపూర్‌లో..



బెల్లంపల్లిలో..



కోటపల్లిలో..

రైతుల పంట రుణాలు మాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జిల్లా వ్యాప్తంగా రైతులు గురువారం సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



లక్సెట్టిపేటలో..



జన్నారంలో..



దండేపల్లిలో..



భీమారంలో..



తాండూర్‌లో..



కాసిపేట మండలం ముత్యంపల్లిలో..



కన్నెపల్లిలో ..



హాజీపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేస్తూ..



మందమర్రి మండలం సారంగపల్లిలో..



చెన్నూర్ మండలం కిష్టంపేటలో..

### పొగతో ఉక్కిరిబిక్కిరి



మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ శివారులోని సిరామిక్స్ కంపెనీలు దట్టమైన కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. గురువారం హాజీపూర్ శివారులోని ప్రాంతాలతో పాటు జాతీయ రహదారి మొత్తం దట్టమైన పొగ కమ్ముకుని వాహనదారుల ఊపిరి బిక్కిరయ్యారు.

## సంక్షిప్త వార్తలు

**పశువులకు గాలికుంటు టీకాలు**

రామకృష్ణాపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/దండేపల్లి: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు తిమ్మాపూర్, హాజీపూర్ మండలం నర్సింగాపూర్, దండేపల్లి మండలం గూడెం గ్రామాల్లో గురువారం పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు పంపిణీ చేశారు. టీకాలతో పాటు నట్టల నివారణ మందులు వేశారు. పశు వైద్యాధికారులు డాక్టర్ రమేశ్‌కుమార్, శాంతిరేఖ, ధన్‌రాజ్, వార్డు కౌన్సిలర్ పారుపెల్లి తిరుపతి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

చెన్నూర్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ తెలిపారు. పట్టణంలోని 12, 18 వార్డుల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్లు శారద, శాంతరాణి, రాజ్‌కుమార్ ఉన్నారు.

**కోదండ రామాలయ కమిటీ ఎన్నిక**

మంచిర్యాలక్రైం: స్థానిక రైల్వే కాలనీ కోదండ రామాలయ శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులను గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సంతోష్ కుమార్ రాజ్ అధ్యక్షుడిగా బానోత్ వాగ్యరాజు, ఉపాధ్యక్షుడిగా తిరుపతి, రమేశ్, కోశాధికారిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా చందర్, కార్యదర్శిగా శ్రీనివాస్, రాకేశ్‌తో పాటు 12మంది సభ్యులు ఎన్నికయ్యారు.

**స్వచ్ఛ తాగునీటిని సరఫరా చేయాలి**

నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మిక కుటుంబాలకు స్వచ్ఛ తాగునీటిని సరఫరా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ అన్నారు. బీజేపీ నాయకులు జీఎం కార్యాలయంలో డీజీఎం పర్సనల్ అరవిందరావుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమైన రంగు మారిన నీరు కార్మికులు తాగడంతో అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. వారికి స్వచ్ఛ నీటిని అందించకపోతే జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రమేశ్, సదానందం, మొగిళి తదితరులు ఉన్నారు.

**7న మైనార్టీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు**

బెల్లంపల్లి: ఈనెల 7న మైనార్టీ రుణాల మంజూరు కోసం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ కె.సమ్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూ చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు ధ్రువీకరణ పత్రాలతో రావాలని సూచించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

తాండూర్: మాదారానికి చెందిన లింగమ్మకు మంజూరైన రూ.26 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ సాగరిక అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులు సుభాష్, హనీఫ్, అంకూస్, పోశం, వెంకటేశ్ ఉన్నారు.

**ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు**

దండేపల్లి: గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఈవో శ్రీనివాస్ గురువారం తెలిపారు. ప్రధాన ఆలయం, వ్రత మండపాలు, ప్రసాద కౌంటర్‌తోపాటు ముఖ్య ప్రదేశాల్లో మొత్తం 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**వైద్య శిబిరానికి స్పందన**

భీమిని: మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మంచిర్యాల శ్రీహర ఆస్పత్రి వైద్యులు దుర్గం వినోద్, లక్ష్మీప్రసన్నలు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 170 మంది రోగులను పరీక్షించారు. ఎస్సై మహేందర్, హెడ్‌కానిస్టేబుల్ సత్యం, ఓదెలు, ఆర్‌ఎంపీ వైద్యులు ధనుంజయ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

**నిర్లక్ష్యం చేస్తే చర్యలు**

కాసిపేట: మొక్కలు కాపాడటంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఎంఏ అలీం హెచ్చరించారు. మండలంలోని ముత్యంపల్లి పంచాయతీలోని మినీ బృహత్ పల్లెప్రకృతి వనాన్ని గురువారం సందర్శించారు. పిచ్చిమొక్కలు, పొదలు తొలగించాలని గత 20రోజుల క్రితం సూచించినా ఈజీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై మండిపడ్డారు. వారంలోగా పని పూర్తి చేయకపోతే చర్యలు తప్పవన్నారు. పల్లంగూడ పరిధిలోని గొండుగూడలో అవెన్యూ ప్లాంటేషన్, కొండాపూర్‌లో కెనల్ బాండ్ ప్లాంటేషన్లు పరిశీలించారు.

**బీజేపీలో చేరిక**

దండేపల్లి: వెల్గనూర్ ఎంపీటీసీ సభ్యురాలు చుంచు మల్లవ్వ, లింగాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు బోడ అమృత బీఆర్ఎస్ నుంచి గురువారం బీజేపీలోకి చేరారు. వీరికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ కండువా కప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య, రెబ్బనపల్లి ఎంపీటీసీ సభ్యురాలు మౌనిక, నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న సురేఖ

మంచిర్యాలటౌన్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అన్నారు. జిల్లాకేంద్రంలోని 28వ వార్డులో లక్ష్మీనగర్‌లో గురువారం గడప గడపకు వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు చేస్తున్న అవినీతిని ప్రజలకు వివరించారు.

**గడపగడపకూ కాంగ్రెస్ పాదయాత్ర**

చెన్నూర్‌రూరల్: మండలంలోని రచ్చపల్లి గ్రామంలో గడపగడపకూ కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పీసీసీ సభ్యుడు నూకల రమేశ్ ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్మ రాజమల్లాగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాపాగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్, నాయకులు రాంచందర్, నీలయ్య, శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

### విద్యార్థులకు క్విజ్ పోటీలు

మందమర్రిరూరల్: పట్టణంలోని కార్మెల్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం ఫాదర్ రెక్స్, నిర్వాహకులు సిస్టర్ శుభ, బాలస్వామి, శ్యామల, ఉపాధ్యాయులు ఉన్నారు.